శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే బొల్లినేని



**వరికుంటపాడు ,జనవరి21,ప్రభాతవార్త** : తెలుగుదేశంపార్టీ కోసం కష్టిస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తోటలచెరువుపల్లిలో మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ ప్రజా దీవెన యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేశానని , ప్రస్తుతం వైకాపా ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కళ్ళకు ఆ అభివృద్ధి ఏంటో కనిపించడం లేదంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.తాను చేసిన అభివృద్ధి ఏంటో చర్చించేందుకు ఎక్కడికైనా వస్తానని మీరు సిద్ధ మా అంటూ సవాల్ విసిరారు. 250కోట్ల రూపాయలతో చింతలదేవిలో కామధేను ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేప ట్టానని , 27వేలకు పైగా నియోజకవర్గంలో మరుగుదొడ్లు నిర్మించామని, 45పంచాయతీ కార్యాలయాలు, 36అంగన్‌వాడీ భవనాలు , 427కిలోమీటర్ల సిమెంట్లు రోడ్ల నిర్మాణాలతోపాటు మూడు జాతీయ రహదారు లను తన హయాంలోనే నిర్మించామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. అక్రమ మద్యం , ఇసుక మాఫియా, గ్రావెల్ తవ్వకాల్లో వేలకోట్ల కు అవినీతికి పాల్పడ్డారే తప్ప ఆయన చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. టిడిపి హయాంలో 10కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన ప్రజా వేదికను జగన్‌రెడ్డి ఎందుకు కూల్చారో కూడా ఇప్పటికీ అంతు తేలడం లేదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపికోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో కొత్తగా చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, తెలుగుయువత అధ్యక్షుడు ముజ్జె లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు చంద్రా వెంకయ్య, చంద్రా ఉమామహేశ్వర్‌రావ్, జనసేన మండల అధ్యక్షుడు షేక్‌రసూల్‌పటాన్, పోకా మహేష్, వెంకటయ్య, నాదెండ్ల రాజా, భాస్కర్‌రెడ్డి, స్థానిక నేతలు పత్తి రవికుమార్, కొమ్మలపాటి జనార్ధన్, కుంకె చిరంజీవి, మూలే మహేష్, మూలే వెంక టేష్, అబ్దుల్లా, పిడుగు బాలచంద్ర, వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగ యుద్ధభేరి మహాసభ ఏర్పాట్లపై రౌండ్ టేబుల్ సమావేశం



**నెల్లూరు టౌన్, జనవరి 21, ప్రభాతవార్త** ఫిబ్రవరి 10వ తేదీన ఛలో నెల్లూరు మాదిగ యుద్ధభేరి మహాసభ ఏర్పాట్లపై సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య అధ్యక్షతన ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో రౌండ్ టేబుల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మాదిగలందరూ అధిక సంఖ్యలో మాదిగ యుద్ధభేరి మహాసభకు హాజరై విజయవంతం అయ్యే దిశగా ప్రతి ఒక్క మాదిగ నాయకులు, కార్యకర్తలు సైనికుడిలా కృషి చేయాలని ఈ సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి చిన్న పల్లె నుంచి కూడా మాదిగలు ఈ మహాసభకు కదిలి వచ్చేలా నాయకులు మాదిగల్లో చైతన్యం తీసుకుని రావాలని సూచించారు. భారీగా జన సమీకరణ స్వచ్ఛందంగా తరలి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా కృషి చేసి మహాసభను విజయవంతం చేసేందుకు పాటుపడాలన్నారు. మాదిగలు అందరిలో రాజకీయ చైతన్యం కలగాలని, అందరం కలసికట్టుగా ఉండాలని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుడుముల సుబ్బారావు, బద్దేపూడి రవీంద్ర, పలిగిల చిన్నయ్య, బద్దెపూడి వెంకటరావు, తాటిపర్తి రఘు, గడ్డం శేఖర్, మల్లిఖార్జున, కామేష్, సిత్తారి రత్నయ్య, శ్రీనివాస్, హరి, చంటి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆత్మీయ సమావేశం



**తోటపల్లిగూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** మండలంలోని పేడూరు గ్రామంలో గౌడ సంక్షేమ సంఘం తెలుగుదేశం పార్టీ స్థానిక నేత, నిమ్మల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌ఎడ్డి, ముఖ్య అతిధిగా పాల్గొని 2024 ఎన్నికల సందర్భంగా గౌడ కులస్తులు ఏకమై రాష్ట్ర సమైక్య సాధన కోసం టీడీపీని గెలిపించుకోవాల్సిన బాధ్యతను వివరించారు. అత్యంత పారిశ్రామికంగా అభవృద్ధి చెందుతున్న కృష్ణపట్నం కంటైనర్ పోర్టు, తమిళనాడుకు తరలి వెళ్ళిపోవడం ద్వారా దాదాపు పది వేల మంది ఉద్యోగాలు కోల్పోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో వ్యవసాయశాఖ మంత్రి కాకాణి నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నాడని విమర్శించారు. గౌడ కులస్తులు వ్యక్తిగత అభిప్రాయ భేదాలు విడనాడి ఐక్యంగా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, మాజీ సహకార బ్యాంకు చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, గౌడ నేతలు మన్యం జితేంద్ర గౌడ్, మన్యం మధుసూదన్, కిరణ్ కుమార్, నాసిన గిరీష్, ఈదూరు నేతలు వెంపులూరు మనోహర్ గౌడ్, కే.కిషోర్, జాన శ్రీనివాసులు, ఎలసిరి శ్రీహరి, కోసూరు నారాయణ, ఎం.చంద్రశేఖర్, అంతటి శ్రీధర్, కాంతిరెడ్డి, శ్యాం, రావుల సాయి, పొట్లపూడి సీనమ్మ, ఈదూరు గౌడ నేతలు, అభిమానులు, స్థానిక మండల నేతలు పాల్గొన్నారు.

## రజకభవన్ నిర్మాణానికి కృషి చేస్తాం



**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే నగరంలో రజనభవన నిర్మాణానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నాడు. ఆదివారం నగరంలోని పోలంరెడ్డి గార్డెన్స్‌లో టీడీపీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర ఆధ్వర్యంలో రజకుల చైతన్యసభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిధులుగా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావులు హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలనచేసి సంత్గాడ్గేబాబా, చాకలి ఐలమ్మ, మాడెలయ్యస్వామి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ చైతన్య సభకు గంజాం రాఘవేంద్ర అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తానే ధోబీ ఘాట్‌ల మరమ్మత్తులు, రజకులకు ఆధునిక పరికరాలు అందించాలని చంద్రబాబుకు సిఫార్సు చేస్తామని ఆయన హామీ ఇచ్చాడు. భారతదేశంలో కులవివక్షతలు అధికంగా ఉన్నాయని, చదువుతోనే కులవివక్షిత పోతుందని, ఒకపూట తిన్న తినకపోయినా తమ బిడ్డలను మంచి చదువులు చదివించాలని తెలిపాడు. తాను మేయర్‌గా ఉన్నప్పుడు రూ.2కోట్లు బడ్జెట్టు పెట్టి మోడ్రన్ ధోబీ ఘాట్ నిర్మాణానికి కృషిచేస్తే, దానిని వైసీపీ నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించాడు. ప్రభుత్వాలు వస్తూంటాయి, పోతూంటాయి అయితే ప్రజలు ప్రశ్నించడం అలవాటుగా చేసుకోవాలని ఆయన సూచించాడు. ప్రశ్నించకపోతే ఏ సామాజికవర్గానికి మంచి జరగదన్నాడు. వైసీపీకి రజకులపై ప్రేమ ఉంటే ధోబీఘాట్‌ని నిలిపివేసే వారు కాదన్నాడు. రాష్ట్రంపై 13 లక్షల కోట్ల అప్పుభారం ఉందని, ఏ ప్రభుత్వం అప్పుచేసిన దాన్ని ప్రజలే కట్టాలని, పక్కరాష్ట్రాలకు మనకు పెట్రోల్, డీజిల్‌లపై సుమారు 14వ్యత్యాసం ఉందని, ఏమి పాపం చేశామని మనపై ఈ ప్రభుత్వం ఇంత భారం మోపుతోందని విమర్శించాడు. దఫాలువారీగా మద్యపాన నిషేదం చేపడతానని చెప్పి భవిష్యత్తులో మద్యంపై ఆదాయాన్ని చూపించి, రూ.20వేలకోట్లు అప్పుతెచ్చిన ఘనుడు జగన్ అని మండిపడ్డాడు. చంద్రబాబుని సీఎంని చేసుకుంటే కాని రాష్ట్రం బాగుపడదని అబ్దుల్ పేర్కొన్నాడు. అనంతరం మాజీఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ రజకులంగా ఐకమత్యంగా ఉంటేనే మన హక్కులను కాపాడుకోగలమన్నాడు. రజిక సామాజికవర్గంలో ఇంతటి సభను ఎన్నడూ తాను చూడలేదన్నాడు. రజక సామాజికవర్గ నాయకుడిగా రజకులకు ఏ సమస్య వచ్చినా తీర్చడానికి ముందుంటానని, చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి రజకుల అభ్యున్నతికి తోడ్పడతానని ఆయన హామీఇచ్చాడు. ఈ సభలో రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ, శ్రీధర్, పొదిలి శ్రీనివాసులు, కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, దుర్గంపాటి పద్మజ, గంధం బాబు, యానాదయ్య, గంధం అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎల్‌డీఏ డైరెక్టర్‌కు సన్మానం



**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైసీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించిన పులి శ్రీనివాసులు యాదవ్ ఆదివారం డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డిని కలిసి శాలువాతో ప్రత్యేకంగా అభినందించారు. రానున్న ఎన్నికల్లో యువజన విభాగం ప్రత్యేకంగా చొరవ తీసుకుని కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డి, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపు కోసం గట్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు.

# కాకాణి వసూళ్ళే పోర్టు మూతకు కారణం

### టోల్‌గేటు ప్రారంభించడం, మొదలైన రవాణా పతనం

### 10వేలమంది పొట్టగొడుతున్న కాకాణి

### పోర్టు మూసేంతవరకు రహస్యంగా ఉంచడంలో ఆంతర్యమేమిటో..సోమిరెడ్డి



**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం** కృష్ణపట్నంపోర్టుకి వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధ న్‌రెడ్డి అండ్ బ్యాచ్ టోల్‌గేటును ప్రారంభించి మా మూళ్ళ దండకాలు చేయడం మొదలుపెట్టిన నాట నుంచే కంటైనర్ల రవాణా భారీగా తగ్గిపోయిందని, కృష్ణపట్నంపోర్టు మూతపడడానికి ప్రధాన కారణ మని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపిం చాడు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జి ల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమో హ న్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 ఏప్రిల్ 1నుంచి కృష్ణపట్నంపోర్టులో కంటైనర్ కార్యకలాపాలు ప్రారంభమైయ్యాయని, దానిని 30ఏళ్ళ కార్యకలాపాలు సాగించుకునేలా పోర్టుకి కంపెనీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. ఆ తరువాత పదేళ్ళకు, పదేళ్ళకు రెండుసార్లు రెన్యువల్ చేసుకునే అవకాశం అగ్రిమెంటులో ఉందన్నారు. పోర్టుకు అసలైన యజమాని ఏపీ మారిటైమ్ బోర్డుఅన్నాడు. ఒక కంటైనర్ వెజిల్‌ని దించి ట్రాలీ మీద ఉం చేందుకు పోర్టు నిర్వాహకులు హ్యాండ్లింగ్ ఖర్చులుకి రూ.3వేలు తీసుకుంటారన్నాడు. అందులో పోర్టు నిర్వాహకులకు రూ.2వేలు నుండి రూ.2వేల 500లు వరకు ఖర్చని, రూ.500వందలు నుండి వెయ్యి మిగులుతుందని సోమిరెడ్డి తెలిపాడు. కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు తరలిపోవడానికి ప్రధాన కారణం కాకాణి వసూళ్ళేనని ఆయన స్పష్టంచేశాడు. 2012లో కాకాణి, ఆయన అనుచరులు యూనియన్ పేరుతో పోర్టు పరిసరాల్లో ప్రైవేటు టోల్‌గేటును తెరిచారని చంద్రమోహన్‌రెడ్డి వివరించాడు. గోవర్ధ న్‌రెడ్డి అనుచరులు రౌడీమామూలు చెల్లించని వారి ట్రాలీల యజమానులను, సిబ్బందిని పోలీసులు సాయంతో తీవ్రంగా వేధించేవారని ఆయన వెల్లడించాడు. ఈ విషయం ఆనాటి మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి దృష్టికి ట్రాన్సుపోర్టర్లు తీసుకెళ్ళినా వారికి న్యాయం జరగలేదన్నాడు. అప్పటి నుంచి మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కో కంటైనర్ ట్రాలీ నుంచి రూ.1500వందలు నుండి రూ.2వేల వరకు వసూలు చేయడం ప్రారంభించారన్నాడు. కోట్లు పెట్టుబడులు పెట్టిన పోర్టు నిర్వాహకులకు రూ.500లు మిగిలితే ఏపెట్టుబడి పెట్టని కాకాణికి రూ.వేలు మిగిలి, నేడు కృష్ణపట్నం పోర్టు మూత పడి, తమిళనాడుకు తరలిపోవడానికి కారణమైందని మండిపడ్డాడు. యూనియన్ పేరుతో అక్రమ వసూళ్ళు ప్రారంభమైన తరువాత కంటైనర్ల సంఖ్య ఒక లక్షకు తగ్గిపోగా, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.150కోట్లకు పడిపోయిందని సోమిరెడ్డి తెలియచేశాడు. ఈ వసూళ్ళు జగన్‌కి కూడా అందుతుండడంతో ఆయన చూసిచూడనట్లు వ్యవహరించి నేడు పోర్టు మూతకు కారకులైయ్యారన్నాడు. వైజాగ్ పోర్టులోని కంటైనర్ 13ఏళ్ళలో సాధించిన ప్రగతి కృష్ణపట్నంపోర్టు మూడేళ్ళలోనే సాధించిందని ఆయన వెల్లడించాడు. కాకాణిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు 10వేలమంది పొట్టగొట్టే స్థితికి తీసుకొచ్చాడని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. కంటైనర్ తరలిపోయే విషయం నెలరోజుల క్రితమే తెలిస్తే గోవర్ధన్‌రెడ్డి ఏమి చేస్తున్నాడని సోమిరెడ్డి ప్రశ్నించాడు. నేను లెటర్ పెట్టలేదని మాట్లాడుతున్న మంత్రికి కొంచమైనా సిగ్గుండాలన్నాడు. ఏదిఏమైనా నేలటూరులోని ఏపీజెన్‌కో ప్రాజెక్టు ప్రైవేటుపరం కాకుండా కాపాడుకున్న తరహాలోనే కంటైనర్ టెర్మినల్ కూడా తరలిపోకుండా అందరితో కలిసి ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించాడు.

# రానున్న ఎన్నికల్లో అధికారంలోకి టిడిపి



**ముత్తుకూరు,జనవరి21,ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.ఆదివారం ముత్తుకూరు మండలంలో బిజెపి,వైసీపీ నుంచి చేరికలు జరిగాయి.ఈ చేరికలు బిజెపి మైనార్టీ నేత అయిన అబ్దుల్ షఫీఉల్లా ఆధ్వర్యంలో బిజెపి,వైసీపీని నుండి టిడిపిలో చేరికలు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు.ముందుగా జన్కో రోడ్డునుండి ముత్తుకూరు బస్టాండ్ సెంటర్ నుండి బైక్‌ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనకు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.రానున్న ఎన్నికల్లో టిడిపి,జనసేన విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రరాష్ట్రప్రజలు వైసీపీ ఆరాచక పాలన ఎప్పుడు పోతుందని కళ్లలో ఒత్తులు వేసుకుని చూస్తున్నారన్నారు.వైసీపీ నాయకులకు దోచుకోవం,దాచుకోవడం తప్ప ప్రజలకు ఎమైనాచేయాలి అనే ఉద్దేశం లేదన్నారు.సర్వేపల్లి నియోజకవర్గాన్ని నా హయాంలో అభివృద్ధి చేశామని ఆయన గుర్తుచేశారు.స్థానిక మంత్రి ప్రచార ఆర్భాటాలే తప్ప సర్వేపల్లి నియోజకవ రానికి ఆయన చేసిందేమి లేదన్నారు.కృష్ణపట్నం పోర్టులోని కంటైనర్ టర్మినల్‌ను చెన్నైకి తరలించడం జరుగుతుందని ఇదే జరిగితే స్థానికులకు చాలా మందికి ఉద్యోగాలు పోయి రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ఈ కంటైనర్ టర్మినల్‌ను తరలించడానికి సిద్ధంగా లేమాన్నరు.3నెలల తర్వాత అందరికీ మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు.పోరాటాల నుండి రాజకీయాల్లోకి వచ్చానే తప్ప సంపదాన కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు.నా ఒంట్లోని చివరి రక్తపు బొట్టు వరకు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిం చేందుకు కృషిచేస్తామన్నారు.ఇంత పెద్దఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించిన నాయకులను అభినం దించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టి.పి గూడూరు మండల కార్యదర్శి సురేష్‌రెడ్డి, మండల కార్యదర్శి పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,మల్లికార్జున యాదవ్,అక్కయ్యగారి ఏడుకొండలు,కిన్నెలపూడి సిద్ధయ్య ,ఆలి ముత్తు,కొత్తపల్లి రమేష్,వై.కోదండరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన జగనన్న



**ఆత్మకూరు,జనవరి21,ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామస్థాయిలోనే ప్రజలందరికీ సేవలందించి పరిపాలనలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం గండ్లవీడు గ్రామంలో ఆదివారం 9.33కోట్ల వ్యయంతో రామస్వామిపల్లి -నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణానికి , బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి భూమి పూజ చేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18నెలల క్రితం జరిగిన ఆత్మకూరు ఉప ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా పది గ్రామాల ప్రజలు కోరుతున్న రామస్వామిపల్లి-నల్లగొండ్ల రోడ్డు నిర్మాణం , బొగ్గేరు పై కాజ్‌వే నిర్మాణాలకు శంఖుస్థాపన చేయడం శుభపరిణామమని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. అందరి ఆశీర్వాదంతో ఉప ఎన్నికల్లో 82వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించానన్నారు. ఈ గ్రామాలకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు గండ్లవేడు గ్రామానికి చెందిన స్థానిక నాయకులు సమిష్టిగా కృషి చేశారని వారందరిని గ్రామస్తులు అభినందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగనో మ్‌న్‌రెడ్డి చేసిన సంస్కరణల ఫలితంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప నులు అందాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3లక్షల కోట్లను ప్రజలందరికీ అందజే శామన్నారు. పడకండ్ల పంచాయతీలోనే అభివృద్ధి సంక్షేమ పథకాల కింద జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇప్పటివరకు 27కోట్లు అందజేశారని, గత ప్రభుత్వ హయాంలో 2కోట్లు మాత్రమే అందజేశారని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. 5సంవత్సరాల కాలంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడంతో నాడు-నేడు ద్వారా విద్యార్థుల చదువులు అభివృద్ధిలోకి రావడం, సచివాలయ , వాలంటీర్ వ్యవస్థ ద్వారా గడప దాటకుండానే వారి ఇంటికే సంక్షేమం అందుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన విజయవంతంగా ముందుకు సాగిపోతుందన్నారు. ప్రతి కుటుంబ సంక్షేమం, అభివృద్ధికోసం శ్రమిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని అందరూ కళ్ళారా చూశారని , గతంలో మాదిరిగా పచ్చకండువా కప్పుకున్నవారికే పెన్షన్లు, అభివృద్ధి పనులు జరిగేవన్నారు. ఈప్రభుత్వంలో ఇలాంటి వాటికి తావులేకుండా పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్య మంత్రిగామరోసారి దీవించాలని , తనను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విక్రమ్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు జడ్పీటిసి సభ్యులు లక్ష్మీప్రసన్న , ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, సిండికేట్ ఫార్మర్‌సొసైటీ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు రూరల్ వైసిపి కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాథ్‌రెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, గండ్లవీడు వైసిపియువనాయకులు దొరస్వామినాయుడు, పడకండ్ల, వెన్నవాడ సర్పంచ్‌లు , నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచర్లవారిపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వీపీఆర్



**తోటపల్లిగూడూరు, జనవరి 21, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం టీపీ గూడూరు మండలం మాచర్లవారి పాలెంలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమీపంలోని ఎన్‌డీఆర్ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాడు-నేడు కింద కళాశాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నాయుడు కేశవరెడ్డి కళాశాలలో ఐటీఐ కళాశాల ఏర్పాటుకు మ్యాచింగ్ గ్రాంట్ 2 కోట్ల 10 లక్షలను ప్రభుత్వం నుంచి విడుదల చేయించాలని వారికి విన్నవించారు. అనంతరం గ్రామానికి చేరుకున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రి ఎంపీ ల్యాడ్స్ కింద కోటి రూపాయలతో 2కి.మీ మేర నిర్మించిన రహదారులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో 50లక్షలతో వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. దాంతో పాటు గ్రామంలో స్మశానం ప్రహరిగోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మాచర్లవారిపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అనేక అభవృద్ధి కార్యక్రమాలకు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారు. ఇప్పటికే ఈ నియోజకవర్గం అనేక రకాలుగా అభివృద్ధి చెందింది. అంటే అందుకు మంత్రిగారే కారణం.. నా వంతుగా గ్రామస్తుల వినతి మేరకు కోటి రూపాయల ఎంపీ లాడ్స్ వెచ్చించి ఈ గ్రామంలో రహదారులు ఏర్పాటు చేయించాం. అభివృద్ధిలో మేము భాగం అయినందున చాలా ఆనందంగా ఉంది. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, గ్రామీణ అభివృద్ధిలో ముఖ్యమంత్రి జగన్ తన మార్కు పాలన చూపుతున్నారు. ఏ గ్రామంలో చూసినా ఒక సచివాలయం, ఒక హెల్త్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, సుందరమైన పాఠశాలలు కనిపిస్తాయి. ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించే వాలంటీర్ల వ్యవస్థ కనిపిస్తుంది. గ్రామ స్వరాజ్యానికి ఇదే కదా అసలైన నిర్వచనం. సంక్షేమం కొనసాగాలన్నా, అభివృద్ధి జరగాలన్నా మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఈ నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే తప్పకుండా కాకాణి గోవర్ధన్‌రెడ్డినే మళ్ళీ ఎమ్మెల్యేగా గెలుపించుకోవాలని, అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా తన పరిధిలో లేకపోయినా మాచర్లవారిపాలెంలో కోటి రూపాయలతో రోడ్లు వేయించి ప్రజలను ఆదుకోవడం వేమిరెడ్డికే చెల్లిందన్నారు. తాను కష్టపడిన సొమ్మును ప్రజల కోసం ఖర్చు చేసే అరుదైన వ్యక్తిత్వం వీపీఆర్ గారిదని అన్నారు. అనంతరం గ్రామ మహిళలకు గ్యాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డెయిరి డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లకూరు సుధీర్‌రెడ్డి, వెంకట నరేష్‌రెడ్డి, నాయుడు కేశవరెడ్డి, ఎంపీపీ కల్పలత, జడ్పీటీసీ శేషయ్య, నీలమ్మ, కన్వీనర్ శంకరయ్య, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రానున్న టీడీపీ,జనసేన కూటమి



**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం :** మరో రెండునెలల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి అధికారం చేపట్టబోతున్నాయని తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నాడు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజనుకి చెందిన వెలగచెట్టు సంగంకి చెందిన వల్లం విజయ్ వారి మిత్రబృందంతోపాటు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి శాసనసభ్యుడు పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, చంద్రబాబుని సీఎంగా చేసేందుకు అందరు సిద్ధంగా ఉన్నారన్నాడు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, ఊటుకూరు దత్తాత్రేయ, పంట్రంగి అజయ్, సుధాకర్‌రెడ్డి, ఎస్ నాగరాజు, గుంజి శ్రీనివాసులు, ముద్దు కృష్ణ, వెంకటేశ్వర్లుల, నరసింహారావు, సుమన్, చక్రధర్, కల్లూరు బాలురామ్మోహన్, వెంకటేష్, చిత్తూరు శామ్యూల్, రమణమ్మ, దుర్గా, సుమతి, పద్మ, మీనాక్షి భవాని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైనవారు సంక్షేమ పథకాలను వినియోగించుకోండి



**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం :** అర్హులైన ప్రతిఒక్క నిరుపేద కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను వినియోగించుకని అభివృద్ధిలోకి రావాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లోని లెక్చరర్స్ కాలనీలో వికసిత భారత సంకల్పయాత్ర జరిగింది, ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ పేదల అభ్యున్నతికోసం నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. వాటిని సకాలంలో పేదలకు అందేలా ప్రభుత్వ అధికారులు చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, మహిళా మోర్చా కార్యవర్గ సభ్యులు గంటా విజయశ్రీ, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజను ధనలక్ష్మిపురంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆదివారం ప్రారంభించాడు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ 14ఏళ్ళుగా హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో కుంచాల విజయ్‌భాస్కర్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఎంతోమంది పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాడన్నాడు. యువత ప్రతిఒక్కరు రక్తదానంచేసి ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో తాబిత, మస్తానయ్య, హుస్సేన్, పవన్‌రెడ్డి, వినయ్, రవి, వేణు, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ రైతు విభాగం అధ్యక్షుడిగా అచ్యుత్‌రెడ్డి



**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** కోవూరు నియోజకవరనగ పరిధిలోని విడవలూరు మండలానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ పూండ్ల అచ్యుత్‌రెడ్డిని వైసీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా నియమించం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆ పదవిలో ఉన్న సూరా శ్రీనివాసులురెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నందున ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అచ్యుత్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

## అయోధ్య చరిత్ర తెలిపే జాగృతి సంచిక ఆవిష్కరణ

**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో అయోధ్యకు సంబంధించి చారిత్రాత్మక కథలను తెలిపే జాగృతి ప్రత్యేక సంచికను ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి ప్రారంభించారు. ఈ పత్రికలో అయోధ్య రామమందిరంకు సంబంధించి పూర్తి వివరాలు, కథనాలు ఉన్నాయని ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముఖ్ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పెంచల్‌రెడ్డి, రఘురామయ్య, నగేష్, ఆర్ఎస్ఎస్ నాయకులు పేరిశెట్ల రమణయ్య , భక్తులు ఉన్నారు.

## గ్రంథాలయ పనులు పూర్తి.. ప్రారంభానికి సిద్ధం



**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయం నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన గ్రంథాలయంలో జరుగుతున్న రంగులు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రంథాలయ భవనాన్ని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చూడచక్కని విధంగా నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఫిబ్రవరి మాసంలో ఈ గ్రంథాలయ భవన నిర్మాణాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు ప్రారంభించేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రంథాలయానికి తమ తండ్రి పచ్చిపాల శంకర్‌రెడ్డి పేరు పెట్టేందుకు గతంలో రూ. 5 లక్షలను విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణారెడ్డి సతీమణి విజయలక్ష్మి, నెల్లూరు జిల్లా వైసీపీ యువజన విభాగం కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్‌స్వామి, సాయి, పీఆర్‌కేఆర్ గ్రూపు సభ్యులు ఉన్నారు.

## మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలి



**నెల్లూరు టౌన్, జనవరి 21, ప్రభాతవార్త :** మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కాంక్షిస్తూ ఫిబ్రవరి నెల 10వ తేదీన నెల్లూరు నగరం నర్తకి సెంటర్లో నిర్వహించనున్న మాదిగల యుద్ధభేరి మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందిటి సుబ్బయ్య పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా నిరంతరం చేస్తున్న ఉద్యమాలను సైతం ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకుండా మాదిగలను విస్మరిస్తుందని వాపోయారు. ఎస్సీ వర్గంలోని ఒకే వర్గానికి ఆదిపత్య అవకాశాన్ని ఇస్తూ వారిని అందలం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గంలోని మాదిగలు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి సంక్షేమానికై రాజ్యాధికారం అవకాశం కల్పించాలని కోరారు. అందులో భాగంగానే రానున్న ఎన్నికల్లో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాలో ఐదు ఎస్సీ నియోజకవర్గాలు ఉంటే ఒకే సామాజిక వర్గానికి కట్టబెడుతూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లోనైనా సమన్యాయం చేయాలని రాజకీయ పార్టీలను ఆయన కోరారు. మాదిగలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, ఫిబ్రవరి 10న నెల్లూరు నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి మధ్యాహ్నం 3గంటలకు మాదిగల యుద్ధభేరి మహాసభకు ప్రదర్శనగా బయలుదేరుతుందని, అక్కడి నుండి నర్తకి సెంటర్ వరకు చేరుకొని అక్కడ భారీ ఎత్తున బహిరంగ మాదిగల యుద్ధభేరి మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభలో మాదిగ కుటుంబీకులు, యువత, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాదిగల యుద్ధభేరి మహాసభ కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సమావేశంలో కుడుముల సుబ్బారావు, బద్దెపూడి రవీంద్ర, పలిగిల చిన్నయ్య, బద్దెపూడి వెంకటరావు, తాటిపర్తి రఘు, మల్లిఖార్జున, కామేష్, రత్నయ్య, శ్రీనివాస్, హరి, చంటి, సాల్మన్, గడ్డం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు

**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో సోమవారం అయోధ్యలో జరిగే శ్రీ బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు , కోలాటాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని కోదండరామ స్వామి దేవస్థాన చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక దేవస్థానంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అయోధ్యలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేసి భక్తులు వీక్షించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి ప్రసాద కార్యక్రమాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు వెంకటేశ్వర్లురెడ్డి, సాయి సందీప్, తదితరులు ఉన్నారు.

## గౌడ గీత కార్మికుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కావలి రూరల్, జనవరి 21 ప్రభాతవార్త :** కావలి డివిజన్ గౌడ గీత కార్మికుల సంక్షేమ సంఘం 2024 సంవత్సర క్యాలెండర్‌ని ఆదివారం కావలి సబ్‌కోర్టు వీధిలోని ఉప్పాల వెంకయ్య గౌడ్ కాంప్లెక్స్‌లోని గౌడ గీత కార్మికుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం గౌడ సంఘం నేతల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నేతలు మాట్లాడారు. స్వర్గీయ ఉప్పాల వెంకయ్య గౌడ్ గౌడ్ సంఘం స్థాపించి 18 సంవత్సరాలవుతుందన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలను బతికించుకునేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. త్వరలో గౌడ పెద్దల ఆశీస్సులతో కొత్త కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.రానున్న ఎన్నికలలో ఏ రాజకీయ పార్టీ అయితే గౌడ్‌లకు సముచిత స్థానం కల్పిస్తుందో వారికే మా మద్దతు వుంటుందన్నారు. గౌడ కులస్తులకు ఏ సమస్య వచ్చినా సమిష్టిగా పోరాడి వారికి ఎల్లవేళలా అండగా వుంటామన్నారు. గత పది సంవత్సరాలుగా తమ సంఘానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గౌడ సంఘం తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. గౌడ గీత కార్మికులకు అండగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గౌడ సంఘం జిల్లా కమిటీ సభ్యులు యం.యస్.గౌడ్, జంపాని వంశీగౌడ్, కావలి డివిజన్ ఉపాధ్యక్షులు తుళ్ళూరు శ్రీనివాసులు గౌడ్, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, కావలి రూరల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు తుమ్మల వెంకట రమణయ్య గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్‌గౌడ్, పట్టణ యూత్ అధ్యక్షులు ఉప్పాల లక్ష్మిప్రసాద్ గౌడ్, మోర్ల అశోక్‌గౌడ్, కోనంకి ప్రసాద్ గౌడ్, ఉప్పాల మల్లికార్జున గౌడ్, గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.

## సర్వర్లు పనిచేయక కులగణన సర్వేకు అడ్డంకులు

**బిట్రగుంట, జనవరి 21 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో గత మూడు రోజుల నుండి వార్డు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా నిర్వహిస్తున్న కులగణన సర్వేకి సర్వర్లు మొరాయించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు టార్గెట్ పెట్టి పూర్తి చేయాలని వత్తిడులు తెస్తున్నా సర్వర్లు మొరాయించడంతో తామేమి ఏమి చేయలేకపోతున్నామని వారు వాపోతున్నారు. ఉన్నతాధికారులు సర్వర్లలో తలెత్తిన సాంకేతిక సమస్యని పరిశీలించి అడ్డంకులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఊట బావిలో గుర్తు తెలియని మృతదేహం

**అల్లూరు, జనవరి 21 ప్రభాతవార్త** అల్లూరు మండలం కొత్తసింగపేట పొలాల్లోని ఊట బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఆదివారం రైతులు గుర్తించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్ఐ వివరాల మేరకు సుమారు 35-40 సంవత్సరాల మధ్య వయసు గల వ్యక్తి ఆకుపచ్చని షార్ట్ ధరించి వున్నాడని తెలిపారు. ఈ సంఘటన సుమారు వారం రోజుల కిందట జరిగి వుంటుందని మృతదేహం గుర్తు పట్టలేని విధంగా వుందన్నారు. మృతదేహాన్ని నెల్లూరు మార్చురికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉలవపాడులో గడపగడపకు శ్రీరాముని పవిత్ర అక్షింతలు



**ఉలవపాడు, జనవరి21, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉలవపాడులో ఆదివారం పరమపవిత్రమైన ఆయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు వడ్డిపాలెంలో గడపగడపకు రామభక్తులు పంపిణీ చేశారు. ఉలవపాడు వడ్డిపాలెంకి చెందిన పలువురు రామభక్తులు శ్రీరామ నామస్మరణలు చేసుకుంటూ తలపై పవిత్ర అక్షింతలు ఉంచుకుని మంగళవాయిధ్యాల నడుమ భజనలు చేస్తూ గ్రామంలోని ప్రతి ఇంటికి స్వామివారి అక్షింతలను పంపిణీ చేశారు.నేడు శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కావున ఉదయం నుండి గ్రామంలోని వడ్డెరపాలెం రామునిఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.సాయంత్రం ప్రతి ఒక్క హిందువు 5దీపాలు వెలిగించి రెండు దీపాలను ఇంట్లో దేవుని ముందు,ఒక దీపం తులసికోట వద్ద,మరో రెండు దీపాలు ఇంటి ప్రధాన ద్వారం వద్ద వెలిగించాలని గ్రామస్తులను కోరారు.

## అంతారామమయం ఫ్లెక్స్‌లతో ముంచెత్తిన భరతుడు

**కావలి, జనవరి 21 ప్రభాతవార్త :** అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలను పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ 'కావలిని అంతారామమయం' చేశారు. కావలి పట్టణంలోని ట్రంకురోడ్డుపై డివైడర్ల మధ్యన రాముల వారి ఫ్లెక్స్‌లు, హోర్డింగ్‌లతో భరత్‌కుమార్ ముం చెత్తారు. ఒక పండుగ వాతావరణాన్ని కల్పించారు. ట్రంకురోడ్డులో ఎటు చూసినా శ్రీరాముడి కటౌట్లే. ఈ రాముల వారి కటౌట్లు కావలిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాముల వారిపై భక్తిని చాటిచెబుతూ లక్షల రూపాయలు ఖర్చు పెట్టి భరత్‌కుమార్ కావలి ప్రజల ప్రశంసలందుకున్నారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడారు. కొన్ని సంవత్సరాల తర్వాత అయోధ్యలో రామమందిరం నిర్మాణం, శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేయడంతో హిందువుల చిరకాల కల నెరవేరిందన్నారు. ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను ప్రజలందరూ తిలకించి రాముల వారి ఆలయాలలో పూజలు నిర్వహించి జై శ్రీరామ్ నినాదాలతో కావలిలో హోరెత్తించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అయోధ్య రామమందిర ప్రతిష్ట జరగడం ప్రత్యేకతను సంతరించుకుందన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైకాపాన్ని గెలిపించండి- దుర్గారావు

**తోటపల్లిగూడూరు, జనవరి 21, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ వీరాభిమాని పామంజి దుర్గారావు ఆదివారం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే సర్వేపల్లి నియోజక వర్గాన్ని సిమెంటు రోడ్ల నిర్మాణంలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కృషి చేయడాన్ని అభినందించారు. రాజకీయాలకు అతీతంగా ఆయన అందరికి అందుబాటులో ఉన్నాడని తెలిపారు. 2024 ఎన్నికల్లో సమిష్టిగా అందరం కలిసి వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కోడూరు పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కావల్‌రెడ్డి సోదరులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వైసిపి పార్టీ నుండి సూరా సస్పెండ్



**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త :** వైసిపి పార్టీ నుండి జిల్లా రైతు విభాగం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి తెలిపారు. సూరా శ్రీనివాసులురెడ్డి పార్టీ వ్యతిరేఖ కార్యక్రమాలకు పాలుపడుతున్నందున ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు చెప్పారు.

## డైరక్టర్ ఎ.ఎం రత్నంను సన్మానించిన చిననాటి స్నేహితులు



**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త :** నిర్మాత,డైరక్టర్ ,ఆంధ్రా పిలింఛాంబర్ అద్యక్షులు ఎ.ఎం రత్నంను ఆయన చిన్ననాటి స్నేహితులు బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన తాళ్ల నరసింహస్వామి,తదితరులు కలిసి సన్మానించారు. ఎఎం .రత్నం స్వగ్రామం బుచ్చిరెడ్డిపాళెం కాగా ఆయనకు బుచ్చి ప్రజలతో ఎంతో సంబంధబాంధవ్యాలున్నాయి.ఈ సందర్భంగా ఆయన చిననాటి స్నేహితుడు తాళ్ల నరసింహస్వామి మాట్లాడుతు ఎ.ఎం రత్నం బుచ్చిరెడ్డిపాళెం కి చెందిన వాడు కావడం తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. అని ఆయన తనకు చిననాటి స్నేహితుడని చెప్పారు.రత్నం మంచి మనస్సున వ్యక్తి అని ఆయన ఒక ఉన్నతస్థాయిలో ఉండడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పూలమాల వేసి సత్కరించారు.ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,సాయి, సప్రం. మల్లికార్జున,ఎర్రా ధనుంజయ, తదితరులున్నారు.

## శ్రీ ఆయోధ్యబాలరామ విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ఉదయగిరిలో వేడుకలు

**ఉదయగిరి,జనవరి21,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గడ్డంవారిపల్లె గ్రామానికి చెందిన ఒక నిరుపేద రైతు కుమారుడు గడ్డం ప్రసాద్ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అనుచరుడు ఉదయగిరిలో అయోధ్య బాలరామ ప్రాణప్రతిష్ట సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయోధ్య బాలరామవిగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా పట్టణమంతా కాషాయపు జెండాలతో రామనామస్మరణ వినిపించే విధంగా ప్రతి దేవాలయం వద్ద పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని భారతదేశంలోని ప్రజలందరూ పండుగగా నిర్వహిస్తున్న సందర్భంలో ఉదయగిరి ప్రజలు కూడా అందులో భాగస్వాములు కావాలని హిందూ సంప్రదాయ పండుగలన్నింటిలో కల్లా పెద్ద పండుగగా ఈ కార్యక్రమాన్ని జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరికీ స్వీటు బాక్స్‌లు అందించడం జరిగిందని తెలిపారు.550సంవత్సరాల నాటి మందిరం కొరకు పోరాడుతూ న్యాయబద్ధమైన గెలుపుతో శ్రీ బాలరామ విగ్రహ ప్రాణప్రతిష్టను ఆయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్ట చేస్తున్న సందర్భంగా నేడు ఉదయగిరి దేవాలయాల్లో భజనా కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు,బాణాసంచా వేడుకలు,ఏర్పాటు చేశామని తెలిపారు.కలియుగంలో భారతదేశంలో వచ్చిన ఈ పండుగ తరతరాల ప్రజలకు గుర్తుండిపోతుందని ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అడవి పేరంటాళ్లమ్మ దేవాలయాన్ని శుద్ధి చేసిన బిజెపి నాయకులు



**ఉదయగిరి,జనవరి21,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గన్నెపల్లి పంచాయతీలో గల అడవి పేరంటాళ్లమ్మ దేవస్థానంలో దేవాలయాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు,మండల బిజెపి అధ్యక్షులు వెంకటస్వామినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీ ఆయోధ్యలో జరగనున్న శ్రీ బాలరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమం కొరకు యావత్ ప్రపంచమంతా ఎదురు చూస్తున్న తరుణంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములై సాయంత్రం వేళ ఆలయాల వద్ద,ఇళ్లవద్ద,శ్రీరామజ్యోతిని వెలిగించి దీపావళిని జరుపుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జనతాపార్టీ సీనియర్ నాయకులు ఆవుల రోశయ్య,మేకపాటి మల్యాద్రి నాయుడు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడి చేశారంటు పోలీసులకు ఫిర్యాదు



చేజర్ల జనవరి 21 ప్రభాతవార్త ఎటువంటి సంబంధం లేని పొలం విషయంలో నాగులు వెలటూరు గ్రామానికి చెందిన వ్యక్తి దౌపాటి రవీంద్రనాయుడు ఆయన కుమారుడు రవితేజాలు అదే గ్రామానికి చెందిన దళితులపై దాడి చేశారని ఆదివార పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల వివరాల మేరకు గ్రామంలో ఎన్నో సంవత్సరాల నుండి సర్వే నెంబర్ 100లో 2 ఎకరాల 82 సెంట్లు తమ పొలంలో పంటలు పండించుకుంటు జీవనం సాగించుకుంటున్నామని తెలిపారు.అయితే ఆదివారం ఉదయం వరి నాటేందుకు పొలానికి వెళ్లగా పొలానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తి రవీంద్రనాయుడు,ఆయన కుమారుడు ఒక్కసారిగా బొర్రా రామయ్య,చంద్రమౌళి కుటుంబసభ్యులపై దాడి చేసి కులంపేరుతో దూషించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు వారు తెలిపారు. పోలీసులు విచారిస్తున్నారు.

## అయోధ్య శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్బంగా కొండబిట్రగుంటలో ప్రత్యేక పూజలు

**బిట్రగుంట, జనవరి 21 ప్రభాతవార్త** అయోధ్యలో ఈ నెల 22వ తేదిన శ్రీరామ విగ్రహ ప్రతిష్ట సందర్బంగా మండలంలోని కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ధర్మ ప్రచారంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా శ్రీరామ నామ సంకీర్తన,భజనలు, అన్నదానం వంటివి నిర్వహించారు. సోమవారం వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఇవో అరవ రాధాకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు ఈపూరు సత్యనారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగంగుంట గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా

**కావలి రూరల్, జనవరి 21 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం లింగంగుంట గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా అండగా వుంటానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం లింగంగుంట గ్రామంలో వేంచేసియున్న పోలేరమ్మ తల్లి గ్రామోత్సవంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబులు పాల్గొన్నారు. వీరికి గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు భారీ స్వాగతం పలికి దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పోలేరమ్మ తల్లి పొంగళ్లలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ లింగంగుంట ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలు మరువలేనిదన్నారు. గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా వుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు,వైసిపి నాయకులు కందుల శ్రీనివాసులు, ఉడా బ్రహ్మానందం, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో కోవూరు మంచి పేరు తీసుకురావాలి



**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి నియోజకవర్గ , జిల్లా, రాష్ట్రస్థాయిలో కోవూరుకు మంచిపేరు తెచ్చేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి క్రీడా పోటీల్లో క్రికెట్ , వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీల్లో మండలస్థాయి విజేతలకు క్రీడా పరికరాల కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ స్థాయిలో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ క్రీడా పోటీలను 112 కోట్ల పైగా వ్యయం చేసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా క్రీడల పట్ల దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. క్రికెట్ పోటీల్లో మండలస్థాయి విజేతలైన జట్టు బుచ్చిలో జరగబోయే నియోజకవరనగ స్థాయి క్రీడల్లో కూడా ప్రథమస్థానం సాధిస్తే ఈ జట్టుకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహక నగదు బహుమతే కాకుండా తాను వ్యక్తిగతంగా ఆ జట్టుకు ప్రోత్సాహక బహుమతిని అంద జేస్తానని ఆటగాళ్ల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కోవూరు క్రీడాకారులకు మంచి గుర్తింపు ఉందని, దానికి మరింత మెరుగులు దిద్దేలా క్రీడాకారులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పోటీల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో గెలుపొందితే జిల్లాతో పాటు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి కూడా మంచి పేరు వస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, ఎంపీడీవో శ్రీహరిలు పలు సూచనలు చేశారు. అనంతరం మండలస్థాయిలో గెలుపొందిన విజేతలకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి,, నెల్లూరు జిల్లా వైసీపీ యువజన విభాగం కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ నాయకులు చిరంజీవి, అంజన్‌రావు, సచివాలయ కన్వీనర్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ



**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన పలువురు నాయకులు కోవూరు పట్టణంలోని ఇంటింటికీ వెళ్లి అక్షింతలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు వీరాంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఈ అక్షింతలకు ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఈఅక్షింతల పంపిణీకార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

## కులగణనకు సహకరించండి- ఈవోఆర్డీ సుమంత్



**వలేటివారిపాలెం జనవరి 21, ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని మండల గ్రామీణాభివృద్ధికారి కె.సమంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దీని వలన భవిష్యత్‌లో ప్రజలకు బహుళ ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయన వివరించారు.మండలంలోని కాకర్లపాలెం,అమ్మపాలెం గ్రామాల్లో ఆదివారం కులగణన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన అమ్మపాలెంలో మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 28వరకు ఇంటింటికి తిరిగి వివరాలు నమోదచేయనున్నట్లు తెలిపారు.29నుంచి ఫిబ్రవరి 2వరకు నమోదు చేసిన సమాచారంపై మార్పులు చేర్పులు సవరణలు చేయనున్నట్లు తెలిపారు.ఫిబ్రవరి 15న పూర్తి జాబితా విడుదల కానుందని ఆయన వివరించారు.ఈ సర్వే ద్వారా ప్రజలు ఏ ఏ సామాజికవర్గాలకు చెందారనే సమాచారంతోపాటు ఆర్థిక సామాజికపరమైన పలు అంశాలు ఇందులో ముడిపడి ఉన్నాయనాన్నరు.ఆయా కులాలకు ప్రభుత్వ పరంగా అందేపథకాలు ఏ మేరకు అందుతున్నాయన్న సమాచారం తెలియనున్నట్లు తెలిపారు.భవిష్యత్‌లో ఆయా కులాలకు తగిన ప్రాతిపదికన న్యాయం చేకూర్చేందుకు ఈ సర్వే ఎంతో దోహదపడుతుందని సుమంత్ తెలిపారు.చుండి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంటు మరియు క్లస్టర్ ఇన్‌చార్జ్ జి.లక్ష్మి ఆధ్వర్యంలో కాకర్లపాలెంలో కులగణన కార్యక్రమం జరిగింది.కాకర్లపాలెంలో ఆమె మాట్లాడుతూ స్థానిక ఎంపీడీవో రఫీక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దీని వలన భవిష్యత్‌లో బహుళ ప్రయోజనాలు చేకూరునున్నట్లు లక్ష్మి వివరించారు.లబ్దిదారుడు,వాలంటీర్‌తోపాటు క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల డివైస్‌లో తంబ్ వేయాల్సి ఉందన్నారు.పూరి సమాచారం ఇందులో నిర్లిప్తంకానుందన్నారు.వాలంటీర్,సచివాలయ సిబ్బంది ఇంటింటికి వస్తారని,ఇందుకు సహకరించాలని ఆమె ప్రజలకు సూచించారు.ఈకార్యక్రమంలో వాలంటీర్లు కండ్లగుంట కళ్యాణి,ఆవుల కళ్యాణి, పెయ్యల అనిత గ్రామనాయకులు నల్లబోతుల బైటంకయయ,నల్లబోతుల బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## స్లో సైక్లింగ్ విజేతలకు బహుమతులు పంపిణీ

**కోవూరు జనవరి 21ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ది లైట్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్లో సైక్లింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం కప్పులు, మెడల్స్‌ను నిర్వాహకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పి. అనిల్‌వర్మ మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ గత సంవత్సరాలుగా ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గెలుపొందిన విజేతలకు పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు ద్వారా కప్పులు, మెడల్స్ దాతల సహకారంతో నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధనయక్షులు తేజ, తన్మయ్, భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గౌతమ్, సభ్యులు కౌశిక్, తదితరులు ఉన్నారు. స్లో సైక్లింగ్‌లో ప్రథమ బహుమతి వై. చెర్రీ, ద్వితీయ బహుమతి కె. లీలాచరణ్, తృతీయ బహుమతి సీహెచ్ అభిరామ్‌లు కైవసం చేసుకున్నారు.

## మంచి కంటి శ్రీనివాసులును అభినందించిన అభిమానులు



**బుచ్చి జనవరి 21 ప్రభాతవార్త** రంగనాథస్వామి ఆలయం చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మంచికంటి శ్రీనివాసులు ఆయన అభిమానులు బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన ఆయన అభిమానులు ఎం.శ్యామ్, ఎ.హరి,నాని,ప్రసన్న,శ్యామ్ తదితరులు ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు శ్రీనన్నకి ఈపదవి రావడం చాలా ఆనందంగా ఉందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆలయ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తారని అన్నారు.




## టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పేర్కొన్నాడు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ సోషల్‌మీడియా సభ్యులతో గిరిధర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణను తెలియ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు బాగుడాలంటే చంద్రబాబుని సీఎం చేసుకోవాలని, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నాడు. ఇప్పటివరకు మాతో పాటే మావెంట నడిచిన ప్రతి కార్యకర్తని టీడీపీ అధికారంలోకి రాగానే వారందరి రుణం తీర్చుకుంటానన్నాడు. ఈ సమావేశంలో రసూల్, షేక్ షంషుద్ధీన్, నూరకాజు మదన్‌కుమార్‌రెడ్డి, పందిపాటి రాము తదితరులు పాల్గొన్నారు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంది బడుగు బలహీనవర్గాలవారే వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంది బడుగు, బలహీనవర్గాలవారేనని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ షంషుద్దీన్ విమర్శించాడు. ఆదివారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో షంషుద్దీన్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు, మధ్య తరగతి ప్రజల్లో ఎలాంటి అభ్యున్నతి జరగలేదన్నాడు. ఆదాయం, కొత్తఉద్యోగాలు లేకపోవడంతో యువతతో సహా అందరూ ఎన్నోకష్టాలు పడుతున్నారని, దానికితోడు ఉచిత కరెంటు ఇస్తానని కరెంటు చార్జీలు విపరీతంగా పెంచాడన్నాడు. కూలీలు, నిరుద్యోగ యువతతో సహా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్ళాల్సిన పరిస్థితిని తీసుకొచ్చిన ఘనుడు జగన్ అని మండిపడ్డాడు. రాష్ట్రం విపత్కర పరిస్థితుల నుండి బయట పడాలంటే చంద్రబాబు సీఎంని చేసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నాడు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సుపరిపాలన బిజెపి పార్టీతోనే సాధ్యం రమేష్‌రెడ్డి



**ఉదయగిరి,జనవరి21,ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని మెట్టప్రాంతవాసుడైన ముడమాల రమేష్‌రెడ్డి ఎమ్ ఆర్ఆర్ ట్రస్ట్‌ను స్థాపించి ఉదయగిరి మెట్టప్రాంత వాసులను విద్యా,వైద్యం ఉచితంగా అందజేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ప్రభాత వార్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ చిన్నతనం నుండి మాజీప్రధాని వాచ్‌పైని ఆదర్శంగా తీసుకుని ఆయన చూపిన అడుగుజాడల్లో ఆయన ఆశయాలను ప్రజల వద్దకు చేరుస్తూ రాజకీయాలకు కొత్త నిర్వచనం అందజేయడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.విద్య కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి వస్తే ప్రజలకు సమర్ధవంతమైన పాలన అందించగలరని తనకు పూర్తి విశ్వాసముందని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలోని స్థితిగతులు తనకు తెలుసని,విద్యా,వైద్యం,న్యాయం,సామాన్య ప్రజలకు అందుబాటులో లేదని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ రైతులకు వెలిగొండ ప్రాజెక్టు నుండి సాగునీరు అందించగలిగితే ప్రతి రైతు అభివృద్ధిలోకి వస్తాడన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్యం తాండవిస్తుందని,కాలయాపన వల్ల వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో కాలువల ద్వారా నీరు ఎప్పుడు అందిస్తారో తెలియని పరిస్థితి ఉందన్నారు.రైతులకు అందాల్సిన నీరు ఆలస్యం అయ్యేకొద్ది తీవ్ర నష్టం ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ప్రాణాళికలు లేని పనుల వలన ప్రభుత్వ ఆదాయంతోపాటు రైతులు అభివృద్ధి కూడా ఆగిపోతుందన్నారు.ఉదయగిరి నియోజకవర్గంలో సెంట్రల్ పాయింట్‌గా వింజమూరులో ఒక మల్టీ సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ వైద్యశాలను ఏర్పాటు చేస్తే వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని,ప్రాణ నష్టం తగ్గుతుందని తెలిపారు.మెట్టప్రాంతమైన ఉదయగిరిలో చారిత్రాత్మకమైన ఉదయగిరి దుర్గంను పర్మాటక కేంద్రంగా ఏర్పాటు చేయగలిగితే ఆనాటి రాజులు నిర్మించిన కోటలు,దుర్గంలు,మసీదులు,కొండమీది ఆహ్లాదకరమైన వాతావరణం చూడగలిగే అవకాశం కల్పించి దుర్గంను పర్యాటక కేంద్రంగా మార్గదంవలన టూరిస్టులు పెరిగి పేరు ప్రఖ్యాతలతోపాటు ఘననీయంగా ఆదాయం పెరుగుతుందని తెలిపారు.అలాగే ఉదయగిరిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువపారిశ్రామిక వేత్తలను తయారు చేయాలని,వారికి ఉపాది చూపిస్తే చదువుకున్న యువత వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు.మహిళలకు,ముఖ్యంగా పేదవారికి న్యాయం జరిగేలా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాని వ్యవస్థను రూపొందించాలని,అలాంటి వ్యవస్థను ఒక్క నరేంధ్రమోధీ నాయకత్వంలోని బిజెపి పార్టీకే సాధ్యమన్నారు.ప్రశ్నించేవారు,చదువుకున్నవారు రాజకీయాల్లోకి రాగలిగితే రాజకీయ చైతన్యం వచ్చి పాలించే పాలకుల తీరు కూడా మారుతుందని తెలిపారు.ఎమ్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ద్వారా కేంద్రాలను ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు ఉచిత విద్యాబోధన అందిస్తున్నామన్నారు.కెరీర్ గైడెన్స్‌తో పాటు స్కిల్ డెవలప్మెంట్ పెంపొందించుటకు పౌండేషన్ ద్వారా ఉచిత విద్యా కేంద్రాలను విద్యాకేంద్రాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.నియోజకవర్గంలోని గ్రామాల్లోని మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కుట్టుమిషన్లు లాంటివి ఎమ్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోధీ ఆశీస్సులతో,జేపి నడ్డా దీవెనలతో,పురందేశ్వరి ఆదేశాలతో పార్టీ హైకమాండ్ ఆదేశిస్తే ఉదయగిరి బిజెపి అభ్యర్థిగా తాను నిలబడటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.నియోజకవర్గంలో బిజెపిపార్టీకి బలమైన క్యాడర్ ఉందని,జరగబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ స్థానాలను గెలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కృష్ణంపల్లిలో నూతన సచివాలయ భవనాలను ప్రారంభించిన మేకపాటి



**ఉదయగిరి,జనవరి21,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని కృష్ణంపల్లిలో గ్రామ సచివాలయాన్ని ,రైతుభరోసా కేంద్రాన్ని,విలేజ్ క్లీనిక్ భవనాన్ని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటిరాజ గోపాల్‌రెడ్డి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా వచ్చిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డికి,జడ్పిటిసి మోడి రామాంజనేయులుకు వైసీపీ నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి,సర్పంచ్ అక్కి ప్రమీల,సర్పంచ్ ముత్తుకుంద లక్ష్మీనారాయణమ్మ హారతులు పల్లి పూలజడివానతో ఘనంగాస్వాగతం పలికారు.డిజే సౌండ్లు,బాణా సంచాలు,గానాభజానలతో ఊరేగింపుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైసీపీ అభిమానులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.నూతనంగి నిర్మించిన సచివాలయాల భవనాల ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో వైసీపీకి వస్తున్న ఆధరణ,ప్రజల ప్రేమాభిమానాలు చూస్తుంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో పులివెందులలో వచ్చే మెజారిటీ ఉదయగిరి నియోజకవర్గంలో కూడా ఖచ్చితంగా వస్తుందన్నారు.ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ,సచివాలయాల వ్యవస్థ,ప్రభుత్వానికి,ప్రజలకు అనుసంధానంగా ఉండే వాలంటీర్ల వ్యవస్థను చూసి దేశంలోని ఎన్నో రాష్ట్రాలు మార్గదర్శకాలుగా తీసుకుని ఆ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆలోచనలు చేస్తూ కార్యాచరణ చేస్తున్నాయని తెలిపారు.కానీ ప్రతిపక్షాలు మాత్రం లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టే విధంగా భ్రమలుకల్పిస్తున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని లేనిపక్షంలో పేదప్రజలు అన్యాయానికి గురిఅవుతారని,పెట్టుబడుదారులు రాజ్యమేలుతారన్నారు.ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యేగా తనను ఆదరించాలని ఆయన సమావేశంలో కోరారు.అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాల కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ, పంచాయతీ సెక్రటరీ శిల్ప,వైసీపీ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన ద్వారా చేతివృత్తుల వారికి నైపుణ్య శిక్షణ



**రాపూరు,జనవరి21ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం దేశంలోని చేతి వృత్తుల వారికి వృత్తిలో నైపుణ్యం పెంపొందించుకునేందుకు 15 రోజులపాటు విశ్వకర్మ యోజన పథకం ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు వెంకటగిరి నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్‌నాయుడు తెలిపారు. ఆదివారం రాపూరు మండలంలోని గిలకపాడు గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్‌సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 కులాల వారికి చేతివృత్తిలో 15 రోజులు శిక్షణ ఇచ్చి శిక్షణ కాలంలో రోజుకి రూ.500 బత్తా ఇచ్చి శిక్షణ అనంతర అవసరమైన వారికి రూ.15 వేలవిలువైన పనిముట్లను అందించడం జరుగుతందని, అంతే కాకుండా వీరికి 5 శాతం వడ్డీతో రుణాలు కూడాఇస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళలకు ఉజ్వల యోజన కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు,స్టవ్‌లు పంపిణీచేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు కిసాన్ సమ్మాన్ యోజన,సుకన్య సమృద్ధి యోజన వంటి అనేక పథకాలను అందిస్తున్నట్లు వివరించారు.అనంతరం గ్రామస్తులకు ప్రధనమంత్రి నరేంద్రమోడీ క్యాలెండర్‌లు, కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజేపి మండల పార్టీ ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య, నాయకులు కుంచం పెంచలయ్య,సీనియర్ నాయకులు శ్రీనివాసుల నాయుడు, కృష్ణయ్య, మండలంలోని వివిధ శాఖల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగరాన్ని అగ్రస్థానంలో నిలుపుతా



**నెల్లూరు జనవరి 21, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ ఒకపక్కా ప్రణాళికతో ఉందని, అందులో భాగంగా నగరాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. ఆదివారం నగరంలోని 9వ డివిజనులోని కుసుమ హరిజనవాడలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ, మహాశక్తి కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నాడు. టీడీపీ హయాంలోనే దమ్ములేని నగరంగా చేసేందుకు సిమెంట్లు వేశామని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు 90శాతం మేర చేపట్టామని ఆయన తెలిపాడు. ఎన్నికల తరువాత ఆగిపోయిన పనులను పూర్తిచేస్తామని పొంగూరు హామీ ఇచ్చాడు. ప్రస్తుత ప్రభుత్వం పేదలను ఇంకా కష్టాల్లోకి నెడుతోందని ఆయన ఆరోపించాడు. పేదల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని నారాయణ అన్నాడు. యువత అభ్యున్నతికోసం ప్రత్యేక ప్రణాళికతో రానున్న టీడీపీ ప్రభుత్వంలో చర్యలు చేపడతానని ఆయన స్పష్టంచేశాడు. రానున్న టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పాలనలో యువతను అన్నివిధాలా ఆదుకునేందుకు విరివిగా రుణాలు ఇవ్వడంతోపాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని తెలియచేశాడు. టెక్నాలజీని డెవలప్‌మెంట్ చేయడమే చంద్రబాబు లక్ష్యమని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు, రామగిరి సుబ్బు, కువ్వారపు నాగేశ్వరరావు, సురేష్, శ్రీహరి, రవి, మంగమ్మ, సుబ్బలక్ష్మి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## బహుబాషా కార్యక్రమాలను ప్రారంభించిన సెబీ

**నెల్లూరు,జనవరి21 ప్రభాతవార్త-విద్య** పెట్టుబడి దారుడకు సులభంగా వ్యాపారం చేసుకోవటం కోసం సెబీ బహుబాషా కార్యక్రమాలను ప్రారంబించటం జరిగిందని సెబీ చైర్‌పర్సన్ మాధవి పూరి బచ్ తెలిపారు. ఆదివారం నగరంలో విలేకరుల సమవేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు తమ రజతోత్సవ సంవత్సరాని పురస్కరించుకుని ఆసియాలోనే ప్రప్రథమంగా లిస్టెడ్ డిపాజిటరీ అయిన సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ క్యాపిటల్ మార్కెట్ ల్యాండ్‌స్కేప్‌లో ఇంక్లూజివిటీ, మాక్సెసిబిలిటీకి తమ నిబద్ధతను వెల్లడించటం జరిగిందన్నారు. ప్రత్యేకమైన బహుబాషా కార్యక్రమాలన సైతం ప్రారంబించామని పేర్కొన్నారు. అనంతరం సిఈఓ నెమాల్‌వోరా మాట్లాడుతు అద్భుతమైన ప్రయాణంలో 25 సంవత్సరాల వేడుకనలు చేసుకోవటం తోపాటూ కీలకమైన కార్యక్రమానలు చేసుకోవటం గౌరవంగా భావిస్తునామని స్పష్టం చేశారు. ఇంక్లూజివిటీ మోక్ల ప్రధాన విలువల ద్వారా మార్గనిర్థేవం చేయబడిన ఈ నూతన ఆవిష్కరణలను అమకు కీలకమైన మైలురాయిగా నిలుస్తాయన్నారు. ఇన్‌క్లూజ్‌విట్రస్ట్‌ని నిర్మించటానికి అవసరమైన అన్నీ రంగాల్లో తాము ప్రవేశించటమే లక్ష్యంగా ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కట్టుబడిపల్లిలో జనంలోకి జనసేన



**సైదాపురం, జనవరి 21, ప్రభాతవార్త** మండల పరిధిలోని దేవరవేమూరు పంచాయతీలో ఉన్న కట్టుబడిపల్లి గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త గూడూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు గడపగడపకు వెళ్లి జనసేన సిద్ధాంతాలను తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీకి సంబంధించి కరపత్రాలను ప్రజలకు అందించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేనలకు ఓటు వేసి గెలిపించాలని గూడూరి వెంకటేశ్వర్లు ప్రజలను కోరారు. అనంతరం జనసేన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మునగాల పెంచలస్వామి, సిద్ది రాజేష్, వేముల మధన్, చింతలపల్లి దర్నిష్, గుంజి పవన్, కొణిదల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

